# వ్యాఖ్యాన సహిత సూత్రములు

## (Hermeneutical Principles)

### ఉపోద్ఘాతం

3వ భాగంలోని చివరి పాఠం, 1 కొరింథీ పత్రికలోని మొదటి ఆరు అధ్యాయాలలో మనం కనుగొనే కొన్ని జీవిత సూత్రాల సారాంశమైయుంటుంది. దేవుడు తన రాజ్యం యొక్క జీవిత సూత్రాలను కొరింథీ పత్రికల వంటి సాహిత్యములో పొందుపరచడం లేఖనాల స్వభావమైయున్నది. ఇది సమస్యను పరిష్కరించే సందర్భంలో తెలియ చెప్పబడింది గనుక ఇది "పనిచేసే వేదాంతము గాను మరియు నైతికత గాను" సూచించబడియుండవచ్చు. ఈ పాఠంలో మనం ఈ సూత్రాలలో కొన్నిటిని పేర్కొని మన ప్రస్తుత సందర్భానికి తగిన అన్వయింపును చేస్తాం.

### పాఠం

మొదటిగా, రోమా సామ్రాజ్యంలో నివసించిన ప్రజల పట్ల మరియు యేసుక్రీస్తు సువార్తకు వారు స్పందించిన తీరు పట్ల పౌలు కలిగిన చారిత్రాత్మక దృష్టిని మనం చూడాలని కోరుతున్నాం. అక్కడ మూడు గుంపుల ప్రజలున్నారు:

ఎ. దేవుని యొద్ద నుండి ఒక భౌతిక సూచక క్రియ కోసం ఎదురుచూసిన **"భౌతిక ఇశ్రాయేలు"**గా గుర్తించబడిన యూదులు (రోమా 11:7, 23). వారు నేటికి ఇంకా చూస్తూనే ఉన్నారు; అయినను, యేసుక్రీస్తు ఒక భౌతిక శరీరంలో వచ్చి సిలువపై చనిపోయి సమాధిలో మూడు దినాలు గడిపాడు గనుక ఆయనయందు విశ్వాసాన్ని వారు వృద్ధి చేసుకోవాల్సిన అవసరమున్నది. ఇది భౌతిక ఇశ్రాయేలు కొరకైన యోనా సూచక క్రియయైయున్నది (మత్తయి 12:39).

బి. తమ్మును తాము "మనుష్య జ్ఞానానికి" అప్పగించుకొనిన **"గ్రీసు దేశస్థులు"** (1 కొరింథీ. 1:21), సాధారణ జనాభాకు ప్రాతినిద్యం వహించిరి. "ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవియున్నను" ఏమీ మారలేదు (1 కొరింథీ. 8:6). వారు తమ మత సంస్థలలో ప్రముఖమైన వ్యక్తి చుట్టూ తిరిగే కొరింథీ సమస్యపై కట్టబడ్డారు. వీరు "రెవరెండ్" అనే బిరుదును చెప్పుకునే వారైయున్నారు. బైబిలులో రెవరెండ్ అనే మాట దేవుడ్ని సూచిస్తుంది మరియు దేవునికి మాత్రమే చెందుతుంది (కీర్తన 111:9). కొంతమందైతే మోషే పీఠం మీద కాక తమ అనుచరులకు క్రీస్తుకు ప్రతినిద్యం వహించటానికి దేవుని ఆలయంలో కూర్చొంటున్నామని చెప్పుకొనుచున్నారు (మత్తయి 23:2; 2 థెస్స. 2:4). ఇతరులు మరింత తగ్గించుకొన్నవారుగా నుండటానికి వెదుకుతుంటారు, కాని ఇంకా ఒక బిరుదుతో, "పాస్టర్" మరియు "బోధకుడు" అనేటటువంటి వాటితో తమ పేర్లు పిలువ బడాలని కోరుకుంటారు. అపొస్తలుడైన పౌలు "నా బలహీనతయందే గాక వేరు విధముగా అతిశయింపను" అని చెప్పినప్పుడు అతడు క్రైస్తవ నాయకులందరికీ ఒక మాదిరిగా మారెను (2 కొరింథీ. 12:5). అతని పత్రికలు "మనుష్యులను గూర్చి అతిశయపడుట"ను నిర్మూలించటానికి అంకితం చేయబడ్డాయి, ఎందుకంటే కొరింథీ సంఘంలో విభజనను తీసుకొచ్చిన గొడవలలో ప్రతిఫలమైన విభేదాలకు ఇది కారణమయ్యెను (1 కొరింథీ. 1:10-12).

క్రైస్తవులు కాపరులు (మేపేవారు) గాను మరియు వర్తమానికులు (సువార్తికులు) గాను సేవ చేస్తారు. ఇది చేసే పనే కాని బిరుదు కాదు. అపొస్తలులు గతించిన తర్వాత, దేవుని సంఘంలో ఉన్న కార్యాలయాలు కేవలం పెద్దలు మరియు పరిచారకులైయున్నారు. వారు నశించిన వారికి ప్రకటించి మందను మేపుతారు (1 తిమోతి 3:1-13; 5:17).

సి. సాతాను రాజ్యంలోని కొంత మంది ప్రజలు దేవుని జ్ఞానాన్ని మరియు దేవుని కృపను అంగీకరించారు. పౌలు దేవుని రాజ్య సందర్భంలో యేసుక్రీస్తును ప్రకటిం చాడు. ఫలితంగా, లోకంలో ఉన్న ఇతర ప్రజలందరి నుండి ప్రత్యేకింప బడిన రాజ్యాన్ని స్వతంత్రించుకొనిన ప్రజల మూడవ గుంపు వచ్చింది. వారే "క్రీస్తు నందు"న్న దేవుని సంఘమైయున్నారు.

సంఘసభ్యులలోని కొందరు యేసుక్రీస్తు సువార్తను అంగీకరించక ముందు కలిగియున్న జీవిత నాణ్యతను పౌలు బయలు పరిచాడు (1 కొరింథీ. 6:9-11). వారి నూతన జన్మ ద్వారా మరియు వారు దేవుని రాజ్యంలోనికి మారటం ద్వారా ఏం జరిగిందో కూడా ఈ లేఖనం వివరిస్తుంది (2 కొరింథీ. 5:17-19). ఈ విధంగా "పతనమైన మానవుడు" దేవునితో సమాధాన పరచబడ్డాడు. అదే విధమైన పరిస్థితులకు క్రైస్తవులు అన్వయించుకోవడానికి దేవుని పరిశుద్ధాత్మ వలన ఒకటవ అధ్యాయం నుండి ఆరో అధ్యాయం వరకు పొందుపరచబడిన కొన్ని నియమాలు క్రింద ఉన్నాయి:

1. మానవులు (తన) అతని యొక్క లేదా ఆమె యొక్క సొంత జ్ఞానాన్ని బట్టి దేవుడ్ని తెలుసుకోలేరు (1 కొరింథీ. 1:21).

    ఎ. "సత్యవంతుడైన దేవుడ్ని మరియు యేసుక్రీస్తు"ను తెలుసుకొనుటయే నిత్యజీవ నాణ్యతయైయున్నది (యోహాను 17:3).

    బి. ఇది దేవుని యొద్ద నుండి వచ్చిన మన ఆత్మ యొక్క జీవితము ఇప్పుడు మన శరీరాలలో నివసిస్తుంది (హెబ్రీ. 12:9). ఇదే మన "స్వభావం." దేవుని ఎరుగని భౌతిక జీవితం మరణము. క్రైస్తవులు దేవుని జ్ఞానం వలన మరణములో నుండి జీవములోనికి దాటియున్నారు (యోహాను 5:24; 1 కొరింథీ. 1:30). మానవుని ఆత్మ దేవుడ్ని తెలుసుకోవడంతో అనుకూలమైనదిగా ఉంటుంది మరియు సౌఖ్యవంతమైనదిగా కూడా ఉంటుంది.

ఎందుకంటే మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చాయి మరియు మొదటిగా అవి ఆయన పోలికలో రూపొందించబడ్డాయి (1 కొరింథీ. 8:6; యాకోబు 3:9). మన ఆత్మలు మన మేదస్సులో ఉండి అవి మన మనస్సులతో, హృదయాలతో మరియు మనసాక్షులతో కూర్చబడ్డాయి. మనం క్రీస్తుమనస్సును కలిగి యున్నాం (1 కొరింథీ. 2:16; హెబ్రీ. 1:3). జీవం గల దేవుడు తప్ప మానవుని ఆత్మకు ఏ ఇతర దేవుడు గాని మతం గాని జీవాన్ని ఇవ్వలేదు. మనం ఈ జీవంగల దేవుని యొద్ద నుండే వచ్చాము (అపొ. కార్య. 17:24-31).

2. దేవుని సంఘము "యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను" సన్నద్ధమైయున్నది (1 కొరింథీ. 1:10). విభజన అనేది యేసుకు అంగీకారయోగ్యమైనది కాదు. ఇది మనుష్య జ్ఞానంగలవారి నిర్ణయాల ఫలితమైయున్నది. కారణాలు క్రింది విధంగా ఉన్నాయి:
   ఎ. క్రీస్తునందున్న దేవుని సంఘం క్రీస్తు శరీరముగా పనిచేస్తుంది (1 కొరింథీ. 12:13; ఎఫెసీ. 4:14-16).
   బి. సంఘ సభ్యుల చిత్తంయొక్క గురి దేవుని చిత్తమైయున్న చోట దేవుని రాజ్య శక్తి కనుపరచబడింది (1 కొరింథీ. 4:20; 6:9).
   సి. దేవుడు తన పరిశుద్ధాత్మ వలన ప్రతి సభ్యునిలోను నివాసము చేస్తాడు; కాబట్టి, నమ్మ కస్తులైన క్రైస్తవులే భూమి మీద ఆయనకు ఆలయమైయున్నారు (1 కొరింథీ. 3:16; 2 కొరింథీ. 6:16).

   పైన చెప్పబడిన వేదాంతము దేవుని జ్ఞానం. దేవుని సంఘముగా ఉండే ప్రక్రియయే ప్రతి సభ్యుని ఆత్మ యొక్క ఆత్మీయ ఎదుగుదల. మనల్ని మనం దేవుని చిత్తానికి మరియు దేవుని జ్ఞానానికి అప్పగించుకోవటం అనేది సంఘ ఆత్మీయ గురిగా మారుతుంది. ఒక ప్రజల గుంపు యొక్క అభివృద్ధి కొరకైన ఇతర గురులన్నియు మరియు ప్రక్రియలన్నియు ఆత్మీయమైనవి కావు. వారు "ప్రకృతి సంబంధులైన మనుష్యుల" జ్ఞానాన్ని ఉపయోగించారు (1 కొరింథీ. 3:1-9).

3. యేసుక్రీస్తు బోధలు, ఆయన జీవిత విధానం మరియు సిలువపై ఆయన చేసిన త్యాగం దేవుని సంఘానికి పునాది (1 కొరింథీ. 3:10-15). సిలువ "మొదటి ప్రాధాన్యత" గలది ఎందుకంటే ఇది దేవుని కృపయైయుండి లోకంలోని ప్రజలు తమ విశ్వాసము ద్వారా, మారుమనస్సు ద్వారా మరియు సువార్త యందున్న తమ విశ్వాసానికి తగిన విధేయత ద్వారా పాపం మరియు మరణం యొక్క శక్తి నుండి తప్పించుకొనునట్లు చేస్తుంది.

   ఆ తరువాత అతిప్రాముఖ్యమైన విషయం ఆత్మీయ ఎదుగుదల (1 కొరింథీ. 2:4, 5; 15:1-5). ఆరాధన కార్యక్రమం కోసం కూడిన సంఘం ఆత్మీయ ఎదుగు దలను ప్రేరేపించవచ్చును, కాని అదిఆత్మీయ ఎదుగుదల కాదు, అది దేవుని ఆరాధించటం మాత్రమే. పరిశుద్ధులకు సేవచేయటం మరియు రక్షించబడాలని వెదికే నశించిన వారికి సేవ చేయటం వలన వచ్చే ఫలితమే ఆత్మీయ ఎదుగుదల (1 కొరింథీ. 16:15). ఆత్మీయ ఎదుగుదల అనేది ఒకడు తనను ప్రేమ కార్యంలో సాధకము చేసుకోవడమే (1 కొరింథీ. 13:3). "కాబట్టి, సహోదరులారా, అట్టివారికిని, పనిలో సహాయము చేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలు కొనుచున్నాను" (1 కొరింథీ. 16:16). ఒక వ్యక్తి తన కండరాలను బలపరచుకోవటం వలన వచ్చే ఫలితమే భౌతిక కండరాల ఎదుగుదల. దేవునికి సేవ చేయడం కోసం జీతం తీసుకుంటే ఆ సేవ లెక్కలోనికి రాదు. అన్నింటికి పైగా క్రైస్తవుడు చేసే సేవ తన సొంత ఎదుగుదల కొరకు చేసేది (1 కొరింథీ 9:17, 18, 23).

4. బైబిల్లో "వ్రాసియున్న సంగతులు" దేవుని మనస్సు నుండి వచ్చాయి; కాబట్టి, బోధకులు మరియు సువార్తికులు:
   ఎ. "వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదు" (1 కొరింథీ. 4:6).
   బి. మనం దేవుని వాక్యాన్ని అందించే విధానంలో సొంత తలాంతులను గూర్చి **అతిశయించకూడదు** ( కొరింథీ. 2:2-4; 3:21-23; 4:7). యేసు మాదిరియైన "తువాలు మరియు పళ్లెం" అనే నాయకత్వాన్ని మనం అభ్యాసం చేసుకోవాలి (యోహాను 13:5).

5. యేసుక్రీస్తు మరియు ఆయన అపొస్తలులు మాత్రమే సంఘ సమూహాలపై అధికారాన్ని కలిగియున్న ప్రజలు (1 కొరింథీ. 4:14-21). దేవుని సంఘానికి భూమి మీద ఎక్కడా ప్రధాన కార్యాలయాలు లేవు. తిమోతి మరియు తీతు వంటి వర్తమానికులు వివిధ సంఘాలకు సేవ చేయటానికి తమ శక్తిని పౌలు అపొస్తలత్వం ద్వారా పొందారే తప్ప -వారు సువార్తను ప్రకటించారు కాబట్టి పొందలేదు (1 కొరింథీ. 4:17; 2 కొరింథీ. 7:6,7; 8:16, 17).

6. ఇతర వ్యక్తి యొక్క మనస్సాక్షికి మరియు వారి హృదయ తలంపులకు తీర్పు తీర్చటం దైవత్వానికి సంబంధించినది. ఇది సంఘంలోని వేరే సభ్యునికి చెందింది కాదు; పెద్దలకు సంబంధించింది కూడ కాదు (1 కొరింథీ. 4:3-5). అయినను, సంఘసభ్యులు సంఘంలోని సభ్యుల ప్రవర్తనను గూర్చి తీర్పు తీర్చడానికి బాధ్యతను కలిగియున్నారు (1 కొరింథీ. 5:3-5).

7. దేవుని సంఘానికి మరియు లోకానికి మధ్య దేవుని చేత గియబడిన ఒక ప్రత్యేకమైన ఆత్మీయ సరిహద్దు ఉంది (1 కొరింథీ. 5:12,13). సంఘం లోకంలో "క్రీస్తునందు"న్నది కాని "లోక ప్రజలు" సంఘంలో ఉండకూడదు. "పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియ జేయునని" ప్రతి గృహిణికి తెలుసు (1 కొరింథీ. 5:6). పాలలో కొంచెం పెరుగును వేసి తోడేసే వారికి కూడా ఇదే సూత్రం అర్థమవుతుంది.

8. సంఘ సభ్యులు పరిశుద్ధులుగా గుర్తించబడ్డారు. అయినను, ఇది మన ఆత్మీయ ఎదుగుదలలో పరిశుద్ధులుగా మారినందున కాదు; అయితే, మనం ఆ దిశగా ముందుకు సాగుతున్నాం (2 కొరింథీ. 3:18). కృపయందున్న దేవుని జ్ఞానమును బట్టి మనం దేవుని చేత పరిశుద్ధులుగా చూడబడ్డాము (1 కొరింథీ. 1:30; 6:11). "మన పస్కాబలిపశువు" యందున్న విశ్వాస మూలమున ఈ కృపలు మనకు వచ్చాయి (1 కొరింథీ. 5:7). అవి మనకు దేవునితో సమాధానాన్ని ఇస్తాయి గనుక మనం ఆయన చిత్తం మన చిత్తమగునట్లుగా చేసి ఆయన నీతిని సేవించగలము (1 కొరింథీ. 16:13; ఎఫెసీ. 2:8-10; రోమా 6:16).

9. మన చివరి పాఠంలో మనం కొనుగొన్న సూత్రాలు దేవుని క్రొత్త నిబంధనలోని జీవ నియమాలైయున్నవి. మన ఆత్మీయ అభివృద్ధి మూలంగా మోషే ధర్మశాస్త్రాన్ని నెరవేర్చు నిమిత్తం మనం దాని నుండి విడుదల పొందియున్నాం; కాబట్టి, "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు" (1 కొరింథీ. 6:12).

10. మరణములో పాపము ఏలును; కాబట్టి, క్రైస్తవులు క్రీస్తునందు కడుగబడి పవిత్రులుగా చేయబడి నీతిమంతులుగా తీర్చబడ్డారు. లైంగిక దుర్నీతి వంటి పాపముల నుండి మనం పారిపోతాము. అది యేసు రక్తము వలన కొనబడిన మన దేహాలకు వ్యతిరేక పాపంగా ఉంటుంది. దేవుని నీతిని సేవించటానికి మన దేహమే మన సాధనము.

ఇవి మనం నేర్చుకొని, వాటియందు విశ్వాసముంచి సంఘంలోను మన వ్యక్తిగత జీవితాల లోను సాధకము చేయగల కొన్ని సూత్రాలు. మనం మొదటి శతాబ్దమందున్న కొరింథీయులను మరియు వారి ప్రత్యేక సమస్యలను వదిలిపెడతాం (వివరణాత్మక శాస్త్రం). మనం సూత్రాలను "ఇక్కడ మరియు ఇప్పుడు" సమయానికి తీసుకువస్తాం (వ్యాఖ్యానశాస్త్రం). అలాగే మనం నేర్చుకున్న అలాంటి పరిస్థితులకు మనం వాటిని అన్వయిస్తాం. మన తరువాత పాఠాల వరుస 4వ భాగంగా పిలువబడుతుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. "పని చేసే వేదాంతము మరియు నైతికత" అనే ఈ మాట ఈ పాఠంలోని ఉపోద్ఘాతంలో వాడబడియుండగా దీని అర్థమేమిటో వివరించండి.
2. యేసుక్రీస్తు సువార్త ప్రకటించబడిన తర్వాత రోమా సామ్రాజ్యంలో ఉన్న ప్రజల క్రొత్త గుంపును గుర్తించండి.
3. గ్రీసు దేశస్థులు గాని లేదా అన్యజనులుగాని తమ మత సంస్థల అభివృద్ధిలో "ప్రకృతి సంబంధమైన మనుష్య" జ్ఞానాన్ని ఉపయోగించటం కొనసాగించిన ఒక కోణాన్ని పేర్కొనండి.
4. సంఘ సభ్యులు "క్రైస్తవులు"గా గుర్తించబడిన విధానంలో ఒక దేశం గాని లేదా ఒక విశ్వవిద్యాలయం గాని లేదా ఎవరైనా ఒక ప్రజల గుంపు గాని "క్రైస్తవులు" గా ఉండగలరని ఆలోచించడం ఎందుకని నిరీక్షింపజాలనిదైయున్నది?
5. దేవుని సంఘంలోని విభజనను స్వీకరించడం అనేది ఎందుకని యుక్తమైనదిగా లేదో మూడు కారణాలను పేర్కొనండి.
6. మానవుడ్ని దేవుడు సృజించిన తర్వాత మొదట ఆవిష్కరించబడింది తన ప్రజలకైన దేవుని కృపా? లేక తన ప్రజలకొరకైన దేవుని ప్రణాళికా?
7. ఒక క్రైస్తవుని ఆత్మీయ ఎదుగుదల కార్యక్రమము నుండి దేవుని ఆరాధన ఎలా వ్యత్యాసమైనది?
8. ఒక బిరుదుతో అతిశయించటానికి తమను నడిపించునట్లు ఒక క్రైస్తవ బోధకుడు గాని లేదా సువార్తికుడు గాని చేయగల మొదటి తప్పు ఏమిటి?
9. ఏ విధమైన నాయకత్వాన్ని యేసు బోధించి క్రైస్తవులకు "మాదిరి వ్యక్తి అయ్యాడు?"
10. సంఘాల కొరకైన కార్యక్రమాలను నిర్వహించి నెరవేర్చటానికి తిమోతికి మరియు తీతుకు హక్కును ఇచ్చింది ఏమిటి?
11. క్రమశిక్షణ అవసరమైన, సంఘానికి పౌలు ఉపయోగించిన ప్రకృతి సంబంధ సూత్రాన్ని తెలియజేయండి.
12. దేవుడు తన ప్రజలకి మరియు పరిపక్వత గల ఆయన ప్రజలు కానివారికి మధ్య ఎల్లప్పుడూ ఒక సరిహద్దును సృజించాడు. ఈ సరిహద్దును "అంత్య దినాలలో" ఆయన ఎలా సృజించాడో వివరించండి.
13. తీర్పు దినానికి సంబంధించి సిలువ యొక్క కృప ఎన్నటికీ ప్రస్తావించబడక పోయినా, మనం తీర్పు కోసం సిద్ధపడునట్లు ఈ కృప క్రైస్తవులమైన మన కోసం ఎలా పనిచేస్తుంది?
14. "అన్నిటియందు స్వాతంత్ర్యముగలదు" అనేది జీవ నియమము అయినప్పటికినీ, దేనియందు స్వాతంత్ర్యమున్నదో తెలియజేయు సరిహద్దులను నిర్ధారించేది ఏమిటి?
15. లైంగిక దుర్నీతి దానిలో పాలుపంచుకొనేవారి దేహానికి వ్యతిరేక పాపంగా ఎలా ఉంటుందో వివరించండి?